


EVENING EDITION

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

4PM
www.suryaa.com
శుక్రవారం
03-10-2025
పేజీలు: 02




# కాంతార చాప్టర్-1 రివ్యూ




రిషబ్ శెట్టి హీరోగా నటించడంతో పాటు దర్శకత్వం వహించిన తాజా సినిమా 'కాంతార చాప్టర్ 1'. కాగా భారీ అంచనాల నడుమ ఈ సినిమా ఈ రోజు థియేటర్లలో విడుదలైంది. ఈ చిత్రం ఎలా ఉందో రివ్యూ లోకి వెళ్ళి చూద్దాం. కాంతార ముగింపు దగ్గరే ఈ కథ మొదలైంది. పంజుర్లి జాతర తర్వాత అడవిలో మాయమైపోయిన తన తండ్రి గురించి తెలుసుకోవడానికి శివ (చైల్డ్ రిషిబ్ శెట్టి) తాపత్రయపడుతుంటాడు. ఆ మాయం అయ్యే విషయం వెనుక దశాబ్దాల చరిత్ర ఉంటుంది. కాంతార ప్రాంతం చుట్టూ రాజశేఖర్ అనే రాజు రాజ్యం ఉంటుంది. రాజశేఖర్ వంశం ఏలే కాలంలో ఆ అడవి మొత్తం వాళ్ల ఆధీనంలోనే ఉంటుంది. అదే ప్రాంతంలో బర్మ (రిషబ్ శెట్టి) ఉంటాడు. తన ప్రజల కోసం బర్మ ఏకంగా రాజ్యంలోకే వెళ్లి వ్యాపారం చేస్తుంటాడు. ఈ క్రమంలో జరిగిన కొన్ని నాటకీయ పరిణామాల మధ్య బర్మ, కనకావతి (రుక్మిణి వసంత్)కి దగ్గర అవుతాడు. ఆ తర్వాత ఏం జరిగింది ?, బర్మ తన కాంతార కోసం ఏం చేశాడు ?, అసలు బర్మ ఎవరు ?, అతను ఎక్కడ నుంచి వచ్చాడు ?, ఈ మధ్యలో కనకావతి పాత్ర ఏమిటి ?, ఆమె టార్గెట్ ఏమిటి ? అనేది మిగిలిన కథ. ఈ సినిమాలో కూడా కాంతార ఆత్మ సజీవంగా ఉండేలా రిషబ్ శెట్టి తన ప్రతిభను కనబరిచారు. అటు దర్శకుడిగా, ఇటు నటుడిగా రిషబ్ శెట్టి మెప్పించాడు. సాంప్రదాయాలు, సంస్కృతితో ముడిపెట్టి నడిపిన కథనం బాగుంది. ముఖ్యంగా సెకండాఫ్‌లో హై ఓల్టేజ్ యాక్షన్ ఎలిమెంట్స్ తో పాటు బలమైన భావోద్వేగాలు కూడా ఆకట్టుకున్నాయి. కీలక సన్నివేశాల్లో రిషిబ్ శెట్టి అభినయం మొత్తం సినిమాకే మెయిన్ హైలైట్ గా నిలిచింది. ఈ సినిమా కూడా భారీ విజువల్స్ మరియు 'వైల్డ్ యాక్షన్ అండ్ ఎమోషనల్ ఎలిమెంట్స్' తో సాగింది. ఇక వాటికి తగ్గట్టుగానే తన పాత్రలో డిఫరెంట్ వేరియేషన్స్ చూపిస్తూ, తన పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్ తో రిషిబ్ శెట్టి ప్రేక్షకులను మెస్మరైజ్ చేశాడు. రాజుగా జయరాం తన పాత్రలో ఒదిగిపోయారు. కొన్ని కీలక సన్నివేశాల్లో ఆయన నటన చాలా బాగుంది. విలన్ గా నటించిన గుల్షన్ దేవయ్య అద్భుతంగా నటించాడు. ఇక కనకవతి పాత్రలో రుక్మిణి వసంత్ జీవించింది. రుక్మిణి వసంత్ స్క్రీన్ ప్రెజెన్స్ కూడా చాలా బాగుంది. ఇతర కీలక పాత్రల్లో కనిపించిన రాకేష్ పూజారితో పాటు మిగిలిన నటీనటులు కూడా అయా పాత్రల్లో తమ నటనతో మెప్పించారు. రిషిబ్ శెట్టి కమర్షియల్ మూవీకి అనుగుణంగానే ప్లేను నడుపుతూ.. ముఖ్యంగా సినిమాలో యాక్షన్ ఎలిమెంట్స్ ను మరియు బలమైన భావోద్వేగాలను, అలాగే కామెడీ టచ్ ను కూడా సమపాళ్లలో పెట్టడం సినిమాకి ప్లస్ అయింది. అదే విధంగా పాత్రల చిత్రీకరణతో పాటు ఆ పాత్రల నేపథ్యాన్ని కూడా పర్ఫెక్ట్ గా డిజైన్ చేశారు. బరువైన ఎమోషన్స్ తో, భారీ విజువల్స్ తో వచ్చిన ఈ 'హై యాక్షన్ ఎమోషనల్ ఎంటర్ టైనర్ 'కాంతార: చాప్టర్ 1' చాలా వరకు బాగా ఆకట్టుకున్నా.. కథనం పరంగా వచ్చే కొన్ని సీన్స్ సినిమా స్థాయికి తగ్గట్లు పూర్తి స్థాయిలో ఆకట్టుకోవు. అలాగే సినిమాలో ఉన్నంత హైప్ ను సినిమా మొత్తం కంటిన్యూ చేయలేక పోయారు. ఇక రిషిబ్ శెట్టి – విలన్ల మధ్య ట్రాక్ ఇంకా బెటర్ గా ఉండి ఉంటే బాగుండేది. ఈ సినిమాకు సంబంధించి సాంకేతిక విభాగం గురించి మాట్లాడుకుంటే.. సినిమాటోగ్రాఫర్ అరవింద్ ఎస్. కశ్యప్ సినిమాటోగ్రఫీ వర్క్ అద్భుతంగా ఉంది. సినిమాలోని కీలక సన్నివేశాలతో పాటు మిగిలిన యాక్షన్ సన్నివేశాలను కూడా కథాకథనాలకు అనుగుణంగా అద్భుతంగా చిత్రీకరించారు. సురేష్ మల్లయ్య ఎడిటింగ్ కూడా చాలా బాగుంది. ఇక సంగీత దర్శకుడు బి. అజనీష్ లోక్‌నాథ్ సమకూర్చిన పాటలు చాలా బాగున్నాయి. వాటి పిక్చరైజేషన్ కూడా బాగుంది. నేపథ్య సంగీతం కూడా ఆకట్టుకుంది. రిషిబ్ శెట్టి రచయితగా దర్శకుడిగా ఈ చిత్రానికి పూర్తి న్యాయం చేశారు. మంచి కథ, బలమైన వైవిధ్యమైన పాత్రలతో చిత్రాన్ని ఆసక్తికరంగా తీర్చిదిద్దారు. నిర్మాత విజయ్ కిరగందూర్ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ చిత్రాన్ని నిర్మించారు. వారి నిర్మాణ విలువలు అద్భుతంగా ఉన్నాయి. డివోషనల్ టచ్ తో వైల్డ్ యాక్షన్ అండ్ గ్రాండియర్ విజువల్స్ తో వచ్చిన ఈ 'కాంతార: చాప్టర్ 1'లో.. భారీ యాక్షన్ సీక్వెన్సెస్ తో పాటు ఫీల్ గుడ్ ఎమోషన్స్ కూడా చాలా బాగున్నాయి. ముఖ్యంగా రిషిబ్ శెట్టి పవర్ ఫుల్ నటన మరియు దర్శకత్వం, మొత్తం సాంకేతిక విభాగం నుంచి అందిన మంచి పనితనం.. మొత్తం సినిమాకే ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కానీ, ఒకటి రెండు సన్నివేశాలు రోటీన్ గా సాగడం కాస్త మైనస్ అయింది. అయినప్పటికీ, రిషిబ్ శెట్టి తన నటనతో, కాంతార ఇమేజ్ తో ఈ సినిమాని మరో లెవల్ కి తీసుకు వెళ్లారు. ఓవరాల్ గా ఈ చిత్రం కాంతార అభిమానులతో పాటు మిగిలిన అన్ని వర్గాల ప్రేక్షకులను కూడా బాగా అలరిస్తుంది.

## విండీస్‌తో టెస్టులో కేఎల్ రాహుల్ సెంచరీ

వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలి టెస్టులో.. ఇండియన్ ఓపెనర్ కేఎల్ రాహుల్ సెంచరీ నమోదు చేశాడు. టెస్టుల్లో అతనికి ఇది 11వ సెంచరీ కాగా, భారత గడ్డపై అతను రెండో టెస్టు సెంచరీ కావడం విశేషం. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరుగుతున్న టెస్టు మ్యాచ్‌లో ఇండియా రెండో రోజు తాజా సమాచారం ప్రకారం 67 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 218 రన్స్ చేసింది. కేఎల్ రాహుల్ 190 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. ఆ సెంచరీలో 12 బౌండరీలు ఉన్నాయి. భారత కెప్టెన్ శుభమన్ గిల్ హాఫ్ సెంచరీ చేసి ఔటయ్యాడు. చాన్నాళ్ల తర్వాత సెంచరీ చేశాడు రాహుల్. దాదాపు 3211 రోజుల విరామం తర్వాత స్వదేశీ గడ్డపై భారీ ఇన్నింగ్స్ ఆడాడు.



## బయటి ఒత్తిళ్లకు భారత్ తలొగ్గదు.. అమెరికాకు పుతిన్ కౌంటర్

రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో భారత్‌పై అమెరికా సుంకాల మోత మోగిస్తోన్న విషయం తెలిసిందే. యూఎస్ చర్యపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తాజాగా స్పందించారు. ట్రంప్ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ నిర్ణయం వాషింగ్టన్‌కే ఎదురుదెబ్బ అని హెచ్చరించారు.దక్షిణ రష్యాలోని సోచిలో జరిగిన ఓ చర్చా వేదికలో పుతిన్ మాట్లాడారు. 'రష్యా వాణిజ్య భాగస్వాములపై అధిక సుంకాలు విధిస్తే అది ప్రపంచ ఇంధన ధరలపై తీవ్ర ప్రభావం పడుతుంది. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను ఎక్కువగా పెంచేలా చేస్తుంది. యూఎస్ ఆర్థిక వ్యవస్థ నెమ్మదిస్తుంది' అని పుతిన్ హెచ్చరించారు.



## త్వరలో భారత పర్యటనకు తాలిబన్ మంత్రి

అఫ్ఘానిస్థాన్ విదేశాంగ శాఖ మంత్రి అమిర్ ఖాన్ ముత్తఖీ త్వరలో భారత్‌లో పర్యటించనున్నారు. ఆయనపై ఉన్న అంతర్జాతీయ ప్రయాణ నిషేధం మినహాయింపునకు యూఎన్ ఆంక్షల కమిటీ అంగీకారం తెలపడంతో.. వచ్చే వారమే ముత్తఖీ న్యూఢిల్లీకి రానున్నట్లు తెలిసింది. 2021లో అఫ్ఘానిస్థాన్‌లో అధికారం చేపట్టిన తర్వాత తాలిబన్ మంత్రి భారత్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. కాగా, ముత్తఖీ గతనెలలోనే భారత్‌లో పర్యటించాలని అనుకున్నారు. అయితే, ఆయనపై ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి విధించిన ఆంక్షలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఆయన విదేశీ పర్యటనలపై కూడా నిషేధం ఉంది. విదేశాలకు వెళ్లేందుకు ప్రత్యేక మినహాయింపులు అవసరం. దీంతో భారత్ పర్యటనకు తనకు మినహాయింపు ఇవ్వాలని కోరగా.. అందుకు ఆంక్షల కమిటీ ఒప్పుకోలేదు. దీంతో ఆ పర్యటన రద్దైంది. ఇప్పుడు ఆయన విజ్ఞప్తి మేరకు అంతర్జాతీయ ప్రయాణ ఆంక్షల నుంచి తాత్కాలిక మినహాయింపుకు అంగీకారం లభించినట్లు యూఎన్ సెక్యూరిటీ కౌన్సిల్ ప్రకటించింది. దీంతో ముత్తఖీ అధికారికంగా భారత పర్యటనకు లైన్ క్లియరైనట్లైంది. ఆయన అక్టోబర్ 9-16 మధ్య న్యూఢిల్లీలో పర్యటించే అవకాశం ఉంది.

## రజతం గెలిచిన వెయిట్‌లిఫ్టర్ మీరాభాయ్ ఛాను

భారతీయ స్టార్ వెయిట్‌లిఫ్టర్ మీరాభాయ్ ఛాను మళ్లీ మెరిసింది. నార్వేలో జరుగుతున్న వరల్డ్ చాంపియన్‌షిప్‌లో సిల్వర్ మెడల్ గెలుచుకున్నది. 48 కేజీల కేటగిరీలో ఆమె పోటీపడింది. ఈ ఈవెంట్‌లో ఆమె మొత్తం 199 కేజీల బరువును ఎత్తింది. స్నాచ్ విభాగంలో 84 కేజీల బరువు, క్లీన్ అండ్ జెర్క్ విభాగంలో 115 కేజీల బరువును ఆమె ఎత్తి రికార్డు సృష్టించింది. అయితే ఈ టోర్నమెంట్‌లో స్వర్ణ పతకాన్ని కొరియాకు చెందిన వెయిట్‌లిఫ్టర్ రీ సోంగ్ గుమ్ గెలుచుకున్నది.

## నెత్తురోడిన దేవరగట్టు బన్ని ఉత్సవం.. ముగ్గురు మృతి.. 100 మందికి పైగా గాయాలు



కర్నూలు జిల్లా దేవరగట్టు బన్నీ ఉత్సవంలో ఘోరం దసరా పర్వదినం రోజు కర్నూలు జిల్లాలో ఏటా జరిగే దేవరగట్టు బన్ని ఉత్సవం నెత్తురోడింది. సంప్రదాయం పేరిట జరిగే కర్రల సమరం హింసాత్మకంగా మారి ముగ్గురు భక్తులను బలిగొంది. ఈ ఘర్షణలో మరో వంద మందికి పైగా తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. ఈ ఘటనతో దేవరగట్టులో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. వివరాల్లోకి వెళితే... హోళగుంద మండలం దేవరగట్టులో దసరా సందర్భంగా గురువారం అర్ధరాత్రి మాళ మల్లేశ్వరస్వామి కల్యాణం వైభవంగా జరిగింది. అనంతరం స్వామివారి ఉత్సవమూర్తుల ఊరేగింపు ప్రారంభమైంది. ఈ క్రమంలో దేవతామూర్తులను దక్కించుకునేందుకు రెండు వర్గాల భక్తులు కర్రలతో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఏటా జరిగే ఈ కర్రల సమరం ఈసారి శ్రుతిమించి హింసకు దారితీసింది. ఈ భీకర పోరులో ఇద్దరు భక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న వెంటనే జిల్లా ఎస్పీ విక్రాంత పాటిల్, సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఇతర ఉన్నతాధికారులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీగా పోలీసులను మోహరించారు. ఏళ్ల తరబడి కొనసాగుతున్న ఆచారం దేవరగట్టులో మాళ మల్లేశ్వరస్వామిని దక్కించుకోవడానికి నెరణికి, నెరణికితండా, కొత్తపేట గ్రామాల భక్తులు ఒక వర్గంగా, అరికెర, సులువాయి, ఎల్లార్తి సహా ఏడు గ్రామాల భక్తులు మరో వర్గంగా విడిపోయి కర్రలతో తలపడతారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. అయితే, ఏటా ఈ ఉత్సవంలో వందల మంది గాయపడుతున్నా, ఈ ఆచారం మాత్రం ఆగడం లేదు. అధికారులు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా, భక్తులకు అవగాహన కల్పిస్తున్నా హింస మాత్రం ఎప్పటికప్పుడు పునరావృతమవుతూనే ఉంది.



## జాన్వీ హాట్ లుక్స్

తెలుగులో చేసిందే ఒక్క సినిమా.. కానీ కావాల్సినంత గుర్తింపు తెచ్చుకున్నారు జాన్వీ కపూర్. దేవర సినిమాలో తంగం పాత్రతో బాగానే చేరువయ్యారు ఈ బ్యూటీ. ప్రస్తుతం రామ్ చరణ్ పెద్ది సినిమాలో నటిస్తున్నారు. బాలీవుడ్ కంటే తెలుగులోనే ఈ భామకు మంచి ఆఫర్స్ వస్తున్నాయి. పెద్దితో టాలీవుడ్ మోస్ట్ వాంటెడ్ లిస్టులో చేరిపోవాలని చూస్తున్నారు జాన్వీ.తెలుగులో ఎలా ఉన్నా.. హిందీలో మాత్రం ఇప్పటికీ స్ట్రగ్లింగ్ స్టేజ్‌లోనే ఉన్నారు జాన్వీ.అక్కడ ఎంట్రీ ఇచ్చి ఏడేళ్లు దాటినా.. ఇప్పటికీ ఒక్క హిట్ అంటూ వేచి చూస్తూనే ఉన్నారు జాన్వీ. గుంజన్ సక్సేనా, రూహీ లాంటి ఒకటి రెండు సినిమాలు పేరు తెచ్చాయి కానీ స్టార్ హీరోయిన్ హోదా మాత్రం తీసుకురాలేదు.మొన్నొచ్చిన పరమ్ సుందరి సైతం ఫ్లాపే.కాంట్రవర్సీల మధ్య విడుదలైన పరమ్ సుందరికి అవేం పెద్దగా హెల్ప్ అవ్వలేదు. కలెక్షన్స్ 50 కోట్లు కూడా దాటలేదు.ప్రస్తుతం వరుణ్ ధావన్‌తో సన్నీ సంస్కారిలో నటిస్తున్నారు జాన్వీ. ఈమె కెరీర్‌కు అత్యంత కీలకంగా మారింది ఈ చిత్రం. ఇక పెద్ది హిట్టైతే జాన్వీ కెరీర్‌కు తెలుగులో తిరుగులేనట్లే.. వరసగా ఆఫర్స్ క్యూ కడతాయి.

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
EVENING EDITION 4PM

# DASARA SPECAIL MOVIE POSTERS























































